
కథానిక:

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

# తోడు



- మడపల్లి రమేష్‌రాజు

"కవిత్వంలోనూ, జీవితంలోనూ Economy of words & thoughts లేకపోవటం దేశ భక్తి కన్నా హీనమైన పాపం" అని గుడిపాటికి వెంకటాచలం అన్నాడట.

వెంకటాచలం అంటే మా వాడికి మహా ఇష్టం. అందుకు కారణం వాడి పేరు కూడా వెంకటాచలమే. వెంకటాచలాన్ని తమిళంలో వెంగడాచలం అని పలుకుతారట. మావాడు కాస్త ఆధునికంగా వుండావని, అందులో Eco of words అవసరం కాబట్టి వాడి పేరుని జలం అని మార్చేసుకున్నాడు. ఆ పేరు నాకు నచ్చలేదు. నాకే కాదు వాళ్ల తాతగార్కి కూడా నచ్చలేదు. ఆ పేరొక్కటే కాదు. వాడు చేసే చాలా పనులు నాకూ, తాతగార్కి, సమిష్టిగానూ, విడివిడిగానూ నచ్చవు. అందుకే మా స్నేహం ఇంత బలపడింది కూడాను. తాతగార్కి మొన్ననే 94 వెళ్లి 95లో పడ్డారు. నేనూ మా జలం కలిసి యమ్.కామ్. వెలగబెడుతుండేవాళ్లం. మా ఇంట్లో చోటు లేక కాదుగానీ తోడు వుంటాడు కదా అని చదువుకోవటానికి మా జలం ఇంటికి వెళుతుండేవాడ్ని. కానీ మా జలం ఇల్లు సినిమా హాలు కాదు కాబట్టి వారు 21 గంట ఇంట్లో ఉండడు. నేను వాళ్లింటికి చదువుకోవటానకి వెళ్లటం మొదలెట్టిన కొద్ది రోజులకే వాడి వరస నాకేం నచ్చకుండా పోయింది. ఈ విషయంలో వాళ్ల తాతగారూ నాతో ఏకీభవించటంతో ఆయనకీ నాకూ స్నేహం కుదిరిపోయింది. ఆ రోజు నుంచీ జలం కోసం కాకుండా తాతగారి కోసం ఆ యింటికి వెళ్లటం మొదలు పెట్టేను. నేను మొదలెట్టిన దగ్గర్నించీ, సాధార్నంగా తాతగారి దగ్గర కూర్చునే మా జలం అమ్మగారు కూడా అయివూ జాడ లేకుండా పోయారు. ఎవరు ఎటుపోతేనేం గానీ

తాతగారు మంచి మంచి కబుర్లు చెప్పేవారు. "నీకు పెళ్ళైందోయ్?" ఓ రోజు అడగారు.

"అబ్బే! లేదండీ ఇంకా" అన్నాను . ఎందుకో తెలియదుగానీ, సన్నని సిగ్గు పొర నా మాటలని కమ్మిందనే నా అనుమానం.

"మా చలానికీ కాలేదు ... ఇద్దరూ ఒకే ఈడువాళ్లు" అని తనలో తాను మాట్లాడుకు మురిసిపోతున్నారు. నాకు భయం వేసింది. 'మరీ అంత ఆధునికంగా ఉండటం అవసరమా? అమెరికాలో ఇలాంటివి జరిగాయని ఎక్కడో చదివిన గుర్తు కానీ ... ఆ! మీకు చెప్పలేదు కదూ! తాతగారు తాతగారే కానీ తాతగారు కారు. ఆయన భావాలు, ఆలోచనా తీరు చాలా చాలా ఆధునికంగా వుంటాయి.

వుట్టింది బ్రాహ్మం అగ్రహారంలో.

80–85 ఏళ్ల కిందటి మాట.

నాలుగు వేదాలూ క్షుణ్ణంగా నేర్చుకున్న మనిషి పురాణాలు, ఉపనిషత్తులకి ప్రతిపదార్థ తాత్పర్యం

చెప్పగల సమర్ధత ఉన్న మనిషి అటువంటి మనిషి ఆర్య సమాజికుడయ్యారు. ఇంగ్లీషు వాడితో పోరాటం మాట అటుంచి అగ్రహారాన్నే ఎదిరించి కుసాంప్రదాయాలకి వ్యతిరేకంగా ఉద్యమం నడిపిన వ్యక్తి. "మీరిద్దరూ పెళ్లిళ్లు అప్పుడే చేసేసుకోకండోయ్! బాగా చదువుకుని లోక గ్యానం సంపాదించాక మీ భావాలకి తగిన, మిమ్మల్ని ఇష్టపడిన అమ్మాయిల్ని చేసుకోండి" అన్నారు.

నా మనస్సు కాస్తా కుదుటపడింది.

"మేం ఇప్పుడు యంకాం పూర్తి చెయ్యబోతున్నవండి" అన్నాను చెప్పొద్దూ! కాస్తా గర్వంగానే తాతగారు ఓ నవ్వు నవ్వేరు. నవ్వి

"ఏంగెల్స్‌ని ఎప్పుడైనా చదివావా?" అని అడిగాఏరు.

"అబ్బే! ఆ పేరుగల పుస్తకాన్ని మాకు ప్రిస్క్రైబ్ చేయ్యలేదండీ ఈ యేడు" అన్నాను.

ఆయన మళ్లీ నవ్వేరు.

"నేనిస్తాను చదువు" అని ఆ గదిలోనే ఉన్న పుస్తకాల అర చూసింది. అందులోంచి ఫలానా నెంబరు పుస్తకాన్ని తియ్యమన్నారు. తీసాను. "కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగాల పుట్టుక" అని దాని మీద రాసి ఉంది.

"ఇలా కూర్చుని నాకు కూడా వినిపించేలా చదువు" అని దగ్గర్లో వున్న ఓ మేజా బల్ల చూపించేరు.

"ఇదెక్కడి పురాణ పఠనంలో భగవంతుడా!" అనుకుంటూ మొదలెట్టాను.

మూడు రోజులలో ఆ పుస్తకం పూర్తయింది. నా ఆలోచనా రీతిలో నాకే మార్పులు కనిపించాయి.

"తాపీ ధర్మరావుగార్ని చదివావా?" అని అడగారు తాతగారు మరో రోజు.

అదేదో రచయిత పేరని ఈసారి సరిగ్గానే అర్థం చేసుకుని తడువుకాకుండా లేదన్నాను. ఆ పుస్తకాల పఠనం ఆరంభం అయింది. 15 రోజులలో నేనే మారిపోయాను. తాతగారు ఆరోగ్యం కూడా చాలా మెరుగుపడింది. ఈ మధ్య ఆయన మంచం మీద. నుంచీ తన మట్టుకు తాను లేచి కూర్చోగల్గుతున్నారు. అదివరకూ ఓ అర్ధగంట మాట్లాడితే ఆయాసపడిపోయేవారు. ఇప్పుడు గంట కాలం అనర్గళంగామాట్లాడేస్తున్నారు. ఒక్కొరోజు ఆ మాటలతో నా భోజనాల వేళలు కూడా దాటిపోయేవి. ఆ తరువాత మా అమ్మగారి దగ్గర తిట్లు తినేవాడిని. అయినా బాధనిపించేదికాదు. ఉపనిషత్తుల గురించి వేదాల గురించి యజ్ఞ యాగాల గురించి పెళ్ళిళ్ళ గురించి పెళ్లి మంత్రాల గురించి అవి నేటి కాలమాన పరిస్థితులకు ఎలా సరిపోతాయి అన్న విషయం గురించి ఉపన్యాసాల పరంపర. వీటన్నిటినీ రికార్డ్ చేయడానికి మా జలాన్ని టేప్‌రికార్డర్ అరువడిగాను. వాడు "కొత్త సినిమా ఏదో రిలీజవుతోంది. దాని

**ఒంటరి తనంలో ఉన్నప్పుడే మనిషికి ఒక తోడు కావాలి. ఆ తోడుకి వయసు తారతమ్యం లేదు.**


కంప్యూటర్ అంటే ఏమిటి?
ఏఏ పనులకు ఉపయోగపడుతుంది?

మీ కంప్యూటర్‌ను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవడమెలా?

మీ అవసరాలకు ఎలాంటి కంప్యూటర్ కావాలి?

కంప్యూటర్ టెక్నాలజీ
నిన్న ఎలా ఉండేది? నేడు ఎలా ఉంది?
రేపు ఎలా ఉండబోతోంది?

ఇంటర్‌నెట్ అంటే ఏమిటి?
మల్టీమీడియా అంటే ఏమిటి?

అన్ని వర్గాల వారి
అన్ని రకాల ప్రశ్నలకూ సమాధానం...
ఇప్పుడు తెలుగులోనే...

తెలుగు పాఠకులకు ప్రతి నెలా

కంప్యూటర్ విజ్ఞానం EXPRESS

ఆగస్ట్ '97 నుండి వెలువడుతోంది.
నవంబర్ సంచిక మార్కెట్లో ఉంది.

వెల: రు. 15/- సంవత్సర చందా రు.150/-
యం.ఓ./డి.డి. ద్వారా పంపించండి

CRESCENT PUBLICATIONS
Madhu Chowk, Mogalrajapuram
VIJAYAWADA - 520 010
Phone & Fax: 484060
E-Mail: pb@CRESCENT.XEEVGA.XEEMAIL.ems.vsnl.net.in

ప్రాతినిధ్యంలేని ప్రాంతాలలో ఏజంట్లు కావలెను




కోసం కావాలి. సో సారీ బ్రదర్!" అన్నాడు. ఆయన ఉపన్యాసాలను టేప్ చేసి భద్రపరచటం చాలా అవసరం అనిపించింది. కానీ ఆయనకి పళ్ళే లేని కారణంగా మాటలు టేప్ చేస్తే అవి అర్ధవిహీనంగా తయారవుతున్నాయి. షార్ట్‌హ్యాండ్ తెలిసిన స్నేహితుడి కోసం గాలిస్తున్న పరిస్థితిలో ఎప్పుడో ఓ గానుగెద్దు గుమాస్తా గారికి నేను పారేసిన దరఖాస్తు మొలకెత్తి, పుష్పించి, ఫలించి, చేతిలోకి వచ్చి పడింది. ఆ సువార్తని మోసుకుని నా ఏకైక సన్నిహిత స్నేహితుడయిన తాతగార్కి చెప్పడానికి పరుగు పరుగున వెళ్ళాను. "ఏవిటోయ్! అంత హుషారు?" అన్నారు తాతగారు మెల్లగా మంచం మీది నుంచి లేచి కూర్చునే ప్రయత్నం చేస్తూ! నేను ఉత్సాహంగా విషయం చెప్పాను. ఆయన ముఖం వెలిగింది. "ఈ ఊర్లోనేనా?" అడిగారు. నేను కాదన్నా. ఆయన ముఖం రంగుమారి నల్లబడిపోయింది. ముఖం మీది ముడుతలు చిందరవందరగా కదిలాయి. ఆ మధ్యలో కన్నీళ్ళు మెరిశాయి.

◐ ◐ ◐

ఉద్యోగ పర్వంలో ఆరునెలలు గడిచాయి. పండుగ సెలవల్లో మళ్ళీ మా ఊరొచ్చాను. ఇంట్లో సామాన్లు పడేసి తాతగారింటికి పరుగు పెట్టాను. ఆ మధ్య రెండు ఉత్తరాలు రాస్తే ఆయన దగ్గర్నుంచి జవాబు లేదు. ఇంట్లో అడిగితే ఆయన ఆరోగ్యంగానే ఉన్నారన్నారు మా అమ్మగారు.

ఆ ఇల్లు చేరేసరికి గుమ్మంలో మా జలం నాన్నగారు ఎదురయ్యారు. చాలారోజుల తర్వాత కనిపించటంతో సావిట్లో కూర్చో పెట్టి కబుర్లు మొదలెట్టారు. మా జలం అమ్మగారు కూడా వచ్చి మా కబుర్లలో కలిశారు. ఆ కబుర్లు, ఈ కబుర్లు అయినాక వాళ్ళు ఆలోచనా అంచులకి చేరుకుని 'పెళ్ళి విషయం' అన్నారు. నాకు ఆ క్షణంలో తాతగారు గుర్తుకొచ్చారు. "తాతగారి ఆరోగ్యం ఎలా ఉంది?" అడిగాన్నేను. "ఎలా ఉండటం ఏమిటి నాయనా! అలానే ఉంది" అన్నారు మా జలం అమ్మగారు. ఆ మాటలు వినబడినట్లున్నాయి. మేడమెట్ల దగ్గర గది నుండీ "ఎవర్రా అది వచ్చిందీ? అమ్మాయ్!" తాతగారి పిలుపు వినిపించింది. ఆ నాలుగు మాటలలో బోలెడంత ఆయాసం ధ్వనించింది. ఎవరూ ఆ పిలుపుని పట్టించుకోలేదు. తమ మామూలు ధోరణిలో కబుర్లు దొర్లిపోతున్నాయి. మా జలం కోసం వచ్చిన సంబంధాల గూర్చి, వాళ్ళు ఇస్తామన్న కట్నకానుకల గూర్చి జరుగుతోంది ప్రసంగం.

"అమ్మాయ్ బాబున్నాడా!" మళ్ళీ తాతగారి పిలుపు వినిపించింది. అది పిలుపులా లేదు. ఒక మూల్గులా వుంది. "ఎవరూ పలకరు, ఈ ముసలాడు చచ్చాడో, బతికాడో చూడరు." తాతగారు స్వగతంలో అనుకున్న మాటలు నూతిలోంచి వినిపించినట్లు వినిపించాయి. నేను మర్యాద సంకెళ్ళను తెగగొట్టుకుని వాళ్ళ మధ్య నుంచీ లేచి తాతగారి గది వైపు వెళ్ళాను.

అక్కడ.

తాతగారు మంచానికి ఆనుకునిపోయి వున్నారు. దవడ ఎముకలు మరీ సూదిగా కనిపిస్తున్నాయి. ముఖంలో ఎక్కడా జీవకళ లేదు. నేను చాలా దగ్గరగా వెళ్ళాక ఆయనకి చూపు ఆనింది. నన్ను చూసిన ఆ క్షణంలో ఆ నిర్జీవపు కళ్ళల్లో మళ్ళీ వెలిగిన వెలుగుని నా జీవితంలో నేను మరిచిపోలేను.

# ఇంతింతై...

— డా. కల్లూరి ఆనందరావు

అప్పట్నుంచీ మీరంతే!
నలుగురూ మెచ్చిందే ఒప్పంటూ
మీ మాటే నెగ్గించుకుంటూ వచ్చారు
ఆ నలుగురూ మీరే కనుక, పోనీ మీ వాళ్ళే కనుక

మీకు 'ఫణి' నచ్చిందెప్పుడు?
కాకుంటే దానికి తలలు అప్పుడు నాలుగు, ఆపై వేయి
ఇక ముందెన్నవుతాయో?

మీకు 'పాట' చిక్కనైతే కష్టం
'పద్యం' వరదలా పారాలని వుంటుంది
మత్తెక్కించే మతం సారాకు, పద్యం సీ'స'మే కదా!

పుచ్చిస్తే చాలు మీ ఆరామాలు బ్రహ్మమయమౌతాయి
కష్టించినా మా గూళ్ళు గుడిసెలుగానే వుంటాయి
మేం అరిస్తే చాలు-కేకంటారు
మీదైతే మేలు-కవితంటారు
మంగళా 'చరణాల'తో మీరు మడికట్టుకోని దెప్పుడు?
వాగ్దేవికి నైవేద్యమంటూ వ్యవహారం నడపందెన్నడు?
నాలుగు 'పాదాల'తో అందలం ఎక్కేశారు
యాభైఏళ్ళు వయసొచ్చినా మమ్మల్ని
ఎ.బి.సి.డి.ల దగ్గరే ఉంచేశారు

ఇన్నాళ్ళూ చేతన మీది, చలనం మాదయ్యింది
ఇన్నేళ్ళూ సత్తువ మాది, సంపద మీకయ్యింది
ఎప్పట్నుంచో మీరంతే!
మా రక్తం రంగులు చేసి, వసంతాలాడుకోనిదెన్నడు?
మా శవాలతో యుద్ధంచేసి, విజయం పొందదెప్పుడు?

ఇవాళ కత్తిమాది, కదనం మాది
ఎక్స్, వై, జెడ్...మీరెవ్వరైనా సరే,
మీ రౌనంటే ఆరోహణలో మనమైదుగురం
కాదంటే మేమే ఆదిజనం
విరిగిన శిరసుల్నుంచే విజ్ఞానం ప్రసరిస్తాం
తెగిన బొటన వేళ్ళనే బల్లేలుగా గురిపెడతాం

ఇప్పట్నుంచీ మేమంతే